18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 16 జనవరి 2025 | పేజీలు 8

# ఆంధ్రాను స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047గా తయారు చేస్తా

ఈనెల 18న వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆధార్, క్యాస్ట్, నేటివిటీ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు, అడంగల్ వంటి 150 సర్వీసుల వరకు అందుబాటులోకి రానున్నాయి

24 గంటలు నీరు వచ్చే విధంగా నీటి కొళాయి కనెక్షన్లు ఇస్తాం

పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటికి సోలార్ ఎనర్జీ అందిస్తాం

అదనంగా విద్యుత్ తయారు చేసి ఇస్తే యూనిట్‌కు రూ.2.80లు ఆదాయం వచ్చేలా చేస్తాం

ఉగాదికి అందరికీ సోలార్ రూఫ్ టాప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశించాను

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యంత్రిగా నారాచంద్రబాబు నాయుడు పలు హామీలు ఇచ్చారు. మంగళవారం తనసొంత గ్రామమైన చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లెలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొన్ని ముఖ్యమైన హామీలను ఆయన మీడియాకు వెల్లడించారు. ప్రజలు సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి వారి సొంత గ్రామాలకు వస్తున్నారు. ఇది మంచి సంప్రదాయంగా మారుతోందని ప్రతి ఇల్లు, గ్రామం ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 తయారు చేశామాని గతంలో సమైఖ్యాంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు నేను పిలుపునిచ్చిన విజన్ 2020 ద్వారా దేశంలోనే అధిక పర్ క్యాపిటా ఇన్కమ్ పొందే విధంగా తెలంగాణా రాష్ట్రం తయారైందని ప్రపంచం మొత్తంలో కూడా తెలుగు వాళ్ళు ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే వారుగా ఎదుగుతున్నారని, అలాగే ప్రపంచం మొత్తంలో తెలుగువారు గొప్ప ఎంటర్ పేన్యుర్‌కు చిరునామాగా మారుతున్నారంటే గతంలో నేను చేసిన విజన్, అడ్వాన్స్ టెక్నాలజీలను ఉపయోగించడం. వెల్తీ, హేల్తీ, హ్యాపీ సొసైటీ కోసం స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 తయారు చేశాం. అందుకోసమే ప్రభుత్వం పనిచేస్తోంది. వ్యక్తి ఆనందంగా ఉండాలి, కుటుంబం ఆనందంగా ఉండాలి, సమాజం కూడా ఆనందంగా ఉండాలన్నదే నా ఆలోచన అని అన్ని వర్గాలను అభివృద్ధి పరచేందుకు సూపర్ 6 పథకాలు అమలు చేస్తున్నామన్నారు భారత దేశంలో అన్ని రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలోనే రూ.4వేలు, రూ.6వేలు, రూ.10వేలు, రూ.15వేలకు సామాజిక భద్రత పెన్షన్లను పెంచి ఇస్తున్న రాష్ట్రంగా మన రాష్ట్రం ఉంది గర్విస్తున్నామని నెలకు 64లక్షల పెన్షన్లు ఇస్తున్నాం. రూ.33వేల కోట్లు సంవత్సరానికి ఖర్చు చేస్తున్నామని ప్రతి నెల మొదటి తేది నాడు పెన్షన్ ఇస్తున్నాం మని ఐవిఆర్ఎస్ టెక్నాలజీ ఉపయోగించి ఫీడ్‌బ్యాక్ పరిశీలిస్తే భారత దేశంలోనే ప్రజలకు అత్యంత సంతృప్తికారంగా అందిస్తున్న

మిగతా 8లో

# వెలుగులో... అక్రమాలు

గ్రూపు లీడర్లు, సంఘమిత్రల చేతివాటం



సీసీలకు, ఏపీఎంకు వాటాలు

మహిళా సంఘాలపై సమగ్ర విచారణ అవసరం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అవినీతి అనే మాటఓ తేలికైన పదం అయిపోయింది. ఎవరూ దీన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు లేదు అపరిమితంగా ఏ కొద్దిమందో, కాస్త ఆందోళన చెందినప్పటికీ దట్టంగా అల్లుకుపోయిన దుర్వవస్థలో ఏమిచేయలేని అశక్తులుగా మిగులుతున్నారు. నిఘా, నియంత్రణ, దర్యాప్తులు, ప్రత్యేక సంస్థలు, శిక్షలువీటి అన్నింటి ప్రభావం తగ్గి అవినీతి జోలికి వెళ్ళవద్దనే రీతిలో చట్టమంటే భయపడే పరిస్థితులు క్రమంగా సన్నగిల్లుతున్నాయి. కొన్నిగంటల, రోజులవ్యవధిలో వెలుగు చూసి, మీడియా ఎత్తిచూపిన పలు అవినీతి వ్యవహారాలు కథల్లా ఆసక్తి కలిగిస్తున్నంతగా జనంలో ఆలోచన రేకెత్తించడం లేదు. అవినీతి నిర్వచనం నుంచి దానిరకాల వరకు ప్రజల్లో అవగాహన లేదు. అవినీతి వ్యాప్తికి అదేబలమైన కారణం, ఎవరో అవినీతి చేస్తే నాకేంటి? అనే పట్టింపుతనం తప్పే! అవినీతి అంటే అక్రమంగా డబ్బుగడించడం అని అనుకుంటారు సామాన్యులు, ప్రవేటు ప్రయోజనాలకు, ప్రజా వ్యవస్థల్ని, వనరుల్ని, సంపదల్ని, అధికారాన్ని, హోదాను ఏరూపంలోనైనా వాడినా అవినీతే ! నిజానికి పదవి, అధికారం, హోదాల నుంచి పుట్టే ఇలాంటి వృత్తిపరమైన అవినీతే కాక నైతికపరమైన అవినీతి ఇటువంటివి అన్ని సమాజం పైన ప్రతికూల ప్రభావాల్ని చూపుతాయి. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన సాధించి లక్షాధికారులు కావడానికి లక్ష్యంగా ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసినది. గత రెండు

మిగతా 2లో

# మహా కుంభమేళాలో శాస్త్రోక్తంగా చతుర్వేద హవనం ప్రారంభం



4లో

# జాతరలా జననేత ఎమ్మెల్యే గురజాల జన్మదిన వేడుకలు

వెల్లువలా శుభాకాంక్షలు

పోటెత్తిన ఆత్మీయులు.. కార్యకర్తలు, గజమాలతో అభిమానుల నీరాజనం

జాతరను తలపించిన న్యూట్రిన్ ఆవరణం

అలరించిన జబర్దస్త్, సాంస్కృతిక కార్యక్రమాలు



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు న్యూట్రిన్‌ఫ్యాక్టరీ ఆవరణం జనసంద్రంగా మారి జాతరను తలపించింది. సంక్రాంతి పండుగ నాడు.. జననేత, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జన్మదినం సందర్భంగా చిత్తూరు పసుపుమయం అయింది. తన జన్మదిన సందర్భంగా గురజాల జగన్మోహన్ తన తండ్రి చెన్నకేశవులు, సతీమణి ప్రతిమ, సోదరులు గురజాల జీవన్, నవీన్, వ్యక్తిగత కార్యదర్శి కుమారస్వామి, ఆర్ఎస్ నాయుడులతోపాటు కుటుంబ సభ్యులతో కాణిపాక వినాయకస్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. జనహృదయనేత గురజాల జగన్మోహన్ జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి.. ఆత్మీయులు.. అభిమానులు.. ప్రజలు.. తెదేపా, జనసేన, భాజపా పార్టీల నాయకులు కార్యకర్తలు పోటెత్తారు. గురజాల జన్మదిన జాతరలా చిత్తూరు నియోజకవర్గ ప్రజలు సాయ ంత్రం ఐదు గంటల నుండి ఆయన చేపట్టిన ర్యాలీలో అడుగడుగున నియోజకవర్గ అభిమానులు కనీవిని ఎరుగని రీతిలో గజమాలలతో ఆత్మీయ స్వాగతం పలికారు. గత చరిత్రలో ఎన్నడు ఎమ్మెల్యేలకి జరగనటువంటి అపూర్వ జన్మదిన వేడుకలు మొట్టమొదటి సారిగా ఇప్పుడే చూస్తున్నామని కూడా ప్రజలు చర్చించుకోవడం గురజాల జన్మదిన వేడుకల్లో విశేషం. 30వ డివిజన్ టిడిపి మాజీ కార్పొరేటర్ ప్రమీల ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక నాగయ్య కళాక్షేత్ర సమీపంలో క్రేన్ ద్వారా గజమాలను వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే ఉదయం 4గంటల నుండి ఆత్మీయుల శుభాకాంక్షలు వెల్లువలో ఎమ్మెల్యే తడిసి ముద్దయ్యారు. గజమాలు,

మిగతా 5లో



## తిరుచి వాహనపై వేణుగోపాలుడు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో పశువుల పండుగ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి, శుద్ధి తోమాల కొలువు మొదటిగంట ఉత్సవాలకు తిరుమంజనం, పాలు పెరుగు తేనె హరిద్రవం చందన పసుపు ఏకాంతంగా, సర్వదర్శన శుద్ధి రెండో గంట సర్వదర్శనం, ఉత్సవర్ల సమర్పణ, శుద్ధి రాత్రి గంట, ఆలయంలో ఉన్న గోవులకు పూజా కార్యక్రమాన్ని వైభవంగా వేద పండితులు మంత్రోచ్ఛారణ నిర్వహించారు. రాత్రి ఉత్సవమూర్తులని తీర్చి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఊరేగింపు అనంతరం ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నాగరత్నమ్మ, ఏఈఓ రవి, ఆలయ అధికారి సురేష్ కుమార్ ప్రధాన అర్చకులు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎంపీ 89వజయంతి వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి జిల్లాల మాజీ ఎంపీ నూతన కాలువ రామకృష్ణారెడ్డి 89వ జయంతి వేడుకలను పుంగనూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి గోకుల్ సర్కిలలో రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఆయన జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధురాయల్ మాట్లాడుతూ గల్లీనుండి ఢిల్లీ వరకు ఓటమి ఎరుగని నాయకుడిగా ఎదిగి జిల్లావ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి రైతుల పక్షపాతిగా నిలిచిన గొప్ప నాయకుడిని ఎమ్మెల్యే, ఎంపీగా ఆయన చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు పేద ప్రజలకు కాలనీ ఇండ్లను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## కోడి పందేల స్థావరంపై ఎస్ఐ నాగబాబు మెరుపు దాడి

**వాకాడు. మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో జరుగుతున్న కోడిపందాల స్థావరంపై బుధవారం వాకాడు పోలీసులతో ఎస్ఐ నాగబాబు మెరుపు దాడి చేశారు. కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను, నాలుగు కోళ్లను, 3200 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు వాకాడు ఎస్సై నాగబాబు తెలిపారు.



## మాజీ మంత్రికి వైసీపీ నేతల సంక్రాంతి శుభాకాంక్షలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి,వైసీపీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి పలువురు వైసిపి నేతలు సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేశారు. బుధవారం నెల్లూరు నగరంలోని కాకాని గోవర్ధన్‌రెడ్డి నివాసంలో ఆయనను సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తోపాటు వైసీపీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసిపి నాయకులు తంబిరెడ్డి హరిబాబు రెడ్డి,వైసీపీ పట్టణ యువజన అధ్యక్షుడు పాలేటి నాగార్జున,వైసిపి యువజన నాయకులు గంధవల్లి భరత్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కాకాణి గోవర్ధన్ రెడ్డికి శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వైసీపీ నూతన అధ్యక్షులకు ఘన సన్మానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల నూతన అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట పట్టణ వైసిపి అధ్యక్షులు కలికి మాధవరెడ్డి(కె.ఎం.ఆర్ )లను నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాయుడుపేట మండల వైసిపి అధ్యక్షులుగా ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులుగా కలికి మాధవరెడ్డిని నియమించింది. ఈ నేపథ్యంలో సంక్రాంతి సందర్భంగా బుధవారం పట్టణ సమీపంలోని కె.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వైసిపి నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ కావేరి పాకం అశోక్ కుమార్,వైసిపి నాయకులు భాను, చంద్ర తదితరులు నూతన వైసీపీ అధ్యక్షులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# వెలుగులో... అక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)

దశాబ్దాలుగా గ్రామీణ మహిళలుతమ వ్యక్తిగత పొదుపు, రుణసాయం పొందడం, తిరిగి చెల్లించడం జరుగుతుంది. ఈ వ్యవస్థ నిర్వహణ, ఆర్థిక సాయం, అంశాలపై ప్రతి ఆరునెలలకు ఒకసారి ఆడిట్ కూడా నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆడిట్‌లో సంఘంలోని లీడర్ల స్థాయి, సంఘమిత్రలు అవినీతికి పాల్పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అవినీతి మరింత పెరిగిపోతుంది. సంఘమిత్రలపై అలాంటి ఆరోపణలు ఉన్నప్పటికి, వాళ్ళు గ్రూపు సభ్యులను, వీఓ సభ్యులను చాకచక్యంగా తమవైపు తిప్పుకుంటున్నారు. అందులో భాగంగా మండలంలోని వెలుగు సంఘాల అవినీతిని వెలుగు తీయడానికి, గ్రామ సమాఖ్యలు ఏవిధముగా నడుస్తున్నాయో తెలుసుకోవడానికి, మండల సమాఖ్య ఏవిధముగా నడుస్తుందో తెలుసుకోవడానికి, ఎన్ని స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా లోన్లు తీసిచ్చారని, ఎన్నింటికి ఉన్నతి,శ్రీనిధి ద్వారా లోన్లు తీసిచ్చారని సమాచార హక్కు చట్టం 2005 ద్వారా దరఖాస్తు పెట్టుకుంటే ఇవన్నీ మీకేంటిపని అని అడిగిన అధికారులు. అంతే కాకుండా మండలంలో దాదాపు 32 గ్రామ సమాఖ్యాలు ఉన్నాయి. ఐతే అందులో కొన్ని గ్రామ సమాఖ్యాలు గత రెండుమూడు సంవత్సరాల నుండి ఉన్నతి చెల్లించడం లేదని, అలాగే కొన్ని గ్రూపులను సంవత్సరాల తరబడి సంఘమిత్రలు చూడటం లేదని,కొన్ని గ్రూపులను అసలు పట్టించుకోవడం లేదని,కొన్ని గ్రూపులలో గ్రూపు లీడర్లు సంఘం డబ్బును స్వాహా చేశారని,కొన్ని గ్రూపులలో గ్రూపు లీడర్లు, సంఘమిత్రలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు చేతివాటం ప్రదర్శించారని, అందులోనూ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌కు వాటాలున్నాయని సంఘమిత్రలు వాళ్ళనోటితో చెప్పడం గమనార్హం. సంఘమిత్రలను ఎన్నిరోజులకు ఒకసారి మార్చాల్సిఉంటుంది, సంఘమిత్ర ప్రధాన విధులు, స్వయం సహాయక సంఘాలను ఎన్నినెలలకు ఒకసారి పరివేక్షించాల్సి ఉంటుంది. అంతే కాకుండా ప్రస్తుతం ఉన్న సంఘమిత్రలు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు మహిళా మండలి సభ్యులు గుసగుసలాడుతున్నారు. అంతే కాకుండా ప్రతి గ్రూపుకు లోన్లు పెడితే కమీషన్ ఇవ్వాల్సిందే నని హుకుం జారీచేస్తున్నారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి గ్రూపులను ఆడిట్ చేయాల్సి ఉంటుంది. ఐతే ఆడిట్ చేసేవారు సక్రమంగా ఆడిట్ చేసి ఉంటే గ్రూపులలో లెక్కలు, చెల్లింపులు, ఉన్నతి, శ్రీనిధి చెల్లింపులు వ్యత్యాసాలు ఎందుకు చూపలేదు. ఉన్న వ్యత్యాసాలను సదరు సంఘమిత్ర, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ దృష్టికి ఎందుకు తీసుకొని వెళ్ళలేదు. ఆడిట్ రిపోర్టులోనైనా వివరాలు నమోదుచేశారా? ఆడిటర్లు కూడా చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు మహిళా సంఘసభ్యులు తెలియజేస్తున్నారు. అంతే కాకుండా బ్యాంకులింకేజి ద్వారా తీసుకున్న ఋణమును సక్రమంగా చెల్లిస్తున్నారా? లేదా?అని ఎప్పుడైనా ఏ.పి.యం గాని, సిసిలుగాని, సంఘమిత్రలుగాని విచారణచేసిన దాఖలాలు ఉన్నాయా? బ్యాంకునుండి నోటీసులు వస్తే గాని తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ తరుణంలో గ్రూపులో జరిగిన అక్రమాల పై విచారణ చేసి గ్రూపు సభ్యులందరిని భాద్యులను చేయాలిగాని ఇద్దరు గ్రూపు లీడర్లు ఉంటే ఒక్కరినే భాద్యులు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించండి అంటూ సదరు గ్రూపు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘమిత్ర తన విధినిర్వహణలో అంకిత భావంతో లేదు కాబట్టి అటువంటి సంఘమిత్రలను ఎందుకు తొలగించడం లేదు. అంతే కాకుండా 32 గ్రామసమాఖ్యాల భహిరంగంగా ఆడిట్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతే కాకుండా ప్రస్తుతం గ్రామసమాఖ్యాలకు సరైన వసతి లేక చాలా ఇబ్బందులు పడుచున్నారు. పంచాయతీలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను గ్రామ సమాఖ్యాలకు కేటాయిస్తే గ్రూపు సభ్యుల సమావేశం,గ్రామసమాఖ్యాల సమావేశం అక్కడ నిర్వహించుకోవడానికి ఆస్కారం ఉంటుదని మహిళా సంఘాల ఆవేదన. గతంలో ఎందరో మహిళా సంఘ సభ్యులు గ్రూపు డబ్బులను సైతం అక్రమంగా దోచుకొని,గ్రామాలు వదిలేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. కావున ఉన్నతాధికారులు వెంటనే ప్రతి గ్రూపును గ్రూపు ఏర్పాటు నుండి ఆడిట్ నిర్వహించాలని మహిళా సంఘ సభ్యులు కోరుకుంటున్నారు.

# గ్రామ దేవతల ఆశీస్సులుంటేనే ప్రజలు సుభిక్షం

### ఉప సర్పంచ్ తేదేపానేత వినోద్ కుమార్ నాయుడు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** గ్రామ ప్రజలు, రైతులు సుఖ శాంతులతో ఉండాలని గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుతూ గుర్రంకొండ ఉపసర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ నాయుడు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం గ్రామంలో వెలసియున్న నాగర్పమ్మ, భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని గ్రామ ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలని పంటలు పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో గ్రామాలు నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రతి గ్రామంలోని రైతులకు, గ్రామ ప్రజలు ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంతోషంగా ఉండాలని సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ దేవతలకు ఒక ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ దేవతలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామానికి ఎలాంటి అరిష్టం జరుగకుండా, ప్రజలు ఆరోగ్యంగా, సు:ఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతకు మొక్కులు చెల్లించుకోవడంతో అంతా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట కోటేశ్వర రావు నాయుడు, రమేష్ నాయుడులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో గ్రామాలకు మహర్దశ

### తేదేపా యువ నాయకులు పరసా పరదేశి



**ఓజిలి, మేజర్‌న్యూస్:** గ్రామాల అభి వృద్ధి టీడీపీతోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పల్లెలకు వెలుగులా రోడ్లు తయార్ అవుతున్నాయని రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వము ఆలోచనలతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ, మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పరసా పరదేశి అన్నారు. ఓజిలి మండలంలోని వీర్ల గూనపాడు గ్రామంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో రూ. 5లక్షలు విలువచేసా సిమెంటు రోడ్డును ప్రారంభించామన్నారు. ఆయన మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. పల్లెలకు పూర్వవైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. పల్లెల్లో సిమెంటు రోడ్లను వేయిస్తున్న ఘనత ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో సిమెంటురోడ్లు, నిర్మించారన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లె పండుగ వారోత్సావాల్లో భాగంగా అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లును నిర్మిస్తున్న ఘనత ఒక కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం,కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తీరుపై కూటమి తేదేపా యువ నాయకులు పరసా పరదేశి కొనియాడారు. నాయకులు చింతలబోయిన నవీన్. వెంబులూరు అశోక్,ఎద్దాల మస్తానరెడ్డి, మధు, ఉమ్మడి నారాయణ,పరసా రత్నం, శివరాజా, వెంకటేష్, శీనయ్య, ఎర్రయ్య సహకారంతో సిమెంట్ రోడ్లు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

## ఆరోగ్య పరిరక్షణపై అదానీ దృష్టి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆరోగ్య పరిరక్షణ కోసం అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణపట్నం పోర్టు పరిధిలోని చిల్లకూరు మండలం వరగలి గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు, యువత, మహిళలు వృద్ధులు క్రమం తప్పకుండా పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వరగలి పంచాయతీ భాగస్వామ్యంతో అదాని కృష్ణపట్నం పోర్టు సిఎస్ఆర్‌లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యత వివరిస్తూ వ్యాధులను ఏ విధంగా రక్షణ పొందవచ్చో వివరించారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.



## నేదురుమల్లి బాలకృష్ణ రెడ్డి జయంతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దివంగత పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి జయంతిని పురస్కరించుకొని బుధవారం వాకాడులోని ఒకప్పటి బాలకృష్ణారెడ్డి సేవా కళాక్షేత్రం ఆవరణంలో ఉన్న ఎన్.బి.కె.ఆర్ సమాధి వద్ద ఆయన చిన్న కుమారుడు వాకాడు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, వైకాపా నాయకులు నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలకృష్ణారెడ్డికి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గూడూరు సుధాకర్ రెడ్డి, దేవారెడ్డి నాగూర్ రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, విద్యా సంస్థల అధ్యాపక బృందం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## కలవగుంట జలాశయంలో మృతదేహం లభ్యం

### మృత్యుడు మురుగన్‌గా గుర్తించిన పోలీసులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కలవగుంట జలాశయంలో వ్యక్తి మృతి దేహం లభ్యమైన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసుల కథనం మేరకు వివరాల్లో ఉన్నాయి. కలవగుంట జలాశయంలో ఓ వ్యక్తి మృతి దేహం లభ్యం అవడంతో స్థానికులు పెనుమూరు పోలీసులకు ఫిర్యాదు అందించారు. దీంతో పెనుమూరు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని జలాశయం నుంచి బయటకు తీశారు. అయితే మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా నిర్ధారించారు. దీంతో పెనుమూరు పోలీసులు మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. అయితే బుధవారం ఉదయం జలాశయంలో లభ్యమైన మృతదేహం కలవగుంటగ్రామానికి చెందిన మురుగన్ (32)గా గుర్తించారు. కలవగుంట గ్రామానికి చెందిన శేఖర్ కుమారుడుగా గుర్తించారు. గత కొంతకాలంగా మురుగన్‌కు మతిస్థిమితం లేదని వైద్య చికిత్సలను అందుకుంటున్నాడని, గత వారం రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు పలుచోట్ల అతని ఆచూకీ కోసం పలుచోట్ల వెతికారు అయితే ఎక్కడ మురుగున ఆచూకీ లేకపోవడం వల్ల పెనుమూరు పోలీసులకు కుమారుడు తప్పిపోయాడు అంటూ ఫిర్యాదు చేశారు. అయితే జలాశయంలో లభ్యమైన మృతదేహం మురుగన్గా కుటుంబీకులు గుర్తించారు. మేరకు పెనుమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.





## జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కనుమ పండుగ పర్వ దినాన శ్రీకాళహస్తీశ్వర స్వామి గిరి ప్రదక్షణ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత. కోటా ఆదేశాలు మేరకు వెయ్యి లింగాల కోన మార్గంలో 2000 మంది భక్తులకి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ కావలి. శివ కుమార్. పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబెడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట, చిరంజీవి, గరిక. సురేష్, దుమ్ము రాయల్, దినేష్, లక్ష్మణ్,మహేష్, దినేష్, దివాకర్, రాజా, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



## సుబ్బారావు యాదవ్‌కి మాధవరెడ్డి, హరినాథ్ రెడ్డిల పరామర్శ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ ముమ్మడి సుబ్బారావు యాదవ్ ఇటీవల గుండె సంబంధిత చికిత్సలు చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం సమాచారం తెలుసుకుని ఓజిలిలోని వారి నివాసానికి వెళ్లిన వైసిపి నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి (కేఎంఆర్), ఓజిలి మండల వైసిపి అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ భాషా, వెల్లి ఉప సర్పంచ్ వైకాపా సీనియర్ నాయకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్‌ను పరామర్శించారు. ఆరోగ్యంగా కోలుకొని త్వరగా ప్రజాక్షేత్రంలోకి రావాలని వారు ఆకాంక్షించారు.



## శోభాయమానంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ

### అలరించిన మంగళ వాయిద్యాలు, బాణాసంచా వేడుకలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో శోభాయమానంగా నిర్వహించారు. గిరిప్రదక్షిణ సందర్భంగా నిర్వహించిన మంగళ వాయిద్యాలు, బాణాసంచా వేడుకలు అలరించాయి. సంక్రాంతి పర్వ దినాల సందర్భంగా వ్యవసాయ దారుల జీవితాలతో విడదీయరాని అనుబంధానికి ప్రతీకైన పశు సంపదను పూజించే పవిత్ర కనుమ పండుగ నాడు ఏటా సంప్రదాయ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే గిరి ప్రదక్షిణ అంగరంగ వైభవంగా సాగింది. కాలం మరినా తరగని అనుబంధాలు, విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాయి. కాలినడకన వందలాది మంది భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. పుష్పప్రభ వాహనంపై సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ప్రత్యేక పుష్పాలంకరణలతో కొలువైన స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మల్లాం చెరువు ద్వారా పారుదల, ఆయకట్టు కలిగిన పరిసర 16 ప్రాంతాలు, గ్రామాల మీదుగా సాగిన గిరి ప్రదక్షిణ కన్నుల పండువగా సాగింది. సకల దోషాలు తొలగి, కోరికలు నెరవేరుతాయన్న విశ్వాసంతో పెద్దఎత్తున గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంలో పులకించి, శరవణ భవ, హరోంహర నామ స్మరణలతో పునీతులయ్యారు. మాజీ జెడ్పిటీసీ వంకా రమణయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన చలువపందిళ్ళల్లో మొదటగా హారతులు అందుకుని గిరి ప్రదక్షణకు బయలు దేరే పూర్వకాలం సంప్రదాయ, ఆచార కార్యక్రమాలను కొనసాగించారు. వళ్ళీ, దేవసేనా సమీతుడైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, గౌరమ్మ (గొబ్బి) దేవతను ఆయా గ్రామాల సందర్శనార్థం ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆద్యంతం కార్యక్రమాలను ఆలయ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆలయ ప్రధాన అర్చకులు భానుప్రకాష్ శర్మ గిరి ప్రదక్షిణను శాస్త్రోక్తంగా నిర్వహించగా కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు, స్వామి సేవకులు రామిశెట్టి హరినాథ్, వంకా శ్రీనివాసులు, చేను వెంకటయ్య, చెన్నారెడ్డి రాజశేఖర్ రెడ్డి, పలువురు వసతులు ఏర్పాటు చేసి, భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా నేదురుమల్లి బాలకృష్ణా రెడ్డి జయంతి

**కోట, /వాకాడు, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్ఐకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఐకేఆర్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు విద్యా ప్రధాత దివంగత పద్మశ్రీ బాల కృష్ణా రెడ్డి జయంతిని పురస్కరించుకొని బుధవారం కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాలలతో కళాశాల సంచాలకులు డాక్టర్ వి.వియజ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేదురుమల్లి బాలకృష్ణా రెడ్డి స్థాపించిన ఎన్‌బికెఆర్ విద్యా సంస్థలలో వేలాది మంది చదువుకొని ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో, గౌరవ మైన స్థానాలలో స్థిరపడినట్లు పేర్కొన్నారు. బాలకృష్ణా రెడ్డి అందించిన విద్యాసేవలనుగుర్తించి ఆనాడే ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని అందించినట్లు గుర్తుచేశారు. పేద విధ్యార్థులకు ఆయన విద్యా దానం చేసి విద్యార్థుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని, ఆయన స్థాపించిన విధ్యా సంస్థలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఉపాది పొందుతున్నారని చెప్పారు. ఆ మహనీయుని అడుగు జాడల్లో నేటి తరం విధ్యార్థులు నడవాలని పిలుపునిచ్చారు. బాల కృష్ణా రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నీ విభాగ అధిపతులు, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్‌కు త్వరలో సన్మానం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటినగరంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ గ్రామపంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ కూటమి ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం.థామస్ విప్ అయిన సందర్భంగా ఘన సత్కార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరగాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, దిశా నిర్దేశం చేశారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్, ఉపాధ్యక్షులు విజయ్, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్, నరేష్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు లోకనాథ్ రెడ్డి, 22 గ్రామపంచాయతీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## రాజనేని ఆధ్వర్యంలో సంక్రాంతికి సేవా కార్యక్రమాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చిల్లకూరు మండలంలోని నాంచారమ్మపేట, కడివేడు, నక్కలవారి కండ్రిగ గ్రామాల్లోని గిరిజనులకు రాజనేనివారి సంక్రాంతి సంబరాల్లో భాగంగా గిరిజనులకు ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత శ్రీనివాసులు నాయుడు, సహాయక వ్యవస్థాపకులు శిరీషమ్మ చేతుల మీదుగా బట్టలను పంపిణీ చేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ పేదరికాన్ని దూరం చేసేది చదువు మాత్రమేనని, ప్రతి ఒక్కరూ పిల్లలను బాగా చదివించి అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు. పేదలకు విద్యా, వైద్యం అందించడంలో మా ట్రస్ట్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామయ్య నాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్, అహ్మద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**వృద్ధాశ్రమంలో...** పట్టణంలోని శ్రీసాయిరామ్ వృద్ధాశ్రమంలో ట్రస్ట్ అధ్యర్యంలో సంక్రాతి సంబరాల్లో భాగంగా వృద్దులకు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులునాయుడు సంక్రాతి కానుకగా దుస్తులు, భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక సహాయక వ్యవస్థాపకులు శిరీషమ్మ, ట్రస్ట్ కార్యదర్శి రామా నాయుడు, వెంకటేశ్వర్లు, బాబు, భాస్కర్ పాల్గొన్నారు.



## మహా కుంభ మేళాలో శాస్త్రోక్తంగా చతుర్వేద హవనం ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజంన్యూస్:** ప్రయాగ్ రాజ్ లోని మహా కుంభ మేళాలో ఏర్పాటు చేసిన శ్రీవారి నమూన ఆలయం చెంత బుధవారం చతుర్వేద హవనం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది.



ఈ హెూమాన్ని టీటీడీ ఉన్నత వేదధ్యాయన సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26వ తేదీ మహా కుంభ మేళా ముగిసే వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారు వేదప్రియుడు. నాలుగు వేదాలతో జరిగే యాగాలు శాంతిని, సస్యశ్యామలాన్ని, లోక కల్యాణాన్ని ప్రసాదిస్తాయి. ఈ చతుర్వేద హవనం పాపకర్మలను, జీవకోటి దు:ఖాలను, కరువుకాటకాలను నశింపచేస్తుంది. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, ఎస్టేట్ ఆఫీసర్ గుణ భూషణ్ రెడ్డి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వరసిద్ధునికి 2కిలోల వెండి కవచం విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కి సుమారు 2 కిలోల బరువుగల రూ.2.50 లక్షల విలువచేసే వినాయక స్వామి వారి ప్రతిమ వెండి కవచంను హైదరాబాద్‌కు చెందిన సురేఖ ఆలయ సూపర్ డెంట్ వాసు చేతులు మీదగా బుధవారం. ఉదయం విరాళంగా అందజేశారు. ఈ విరాళ ధాతలకు ఆలయ సంప్రదాయ ప్రకారం. ఆలయ సూపరింటెండెంట్ వాసు చేతులు మీదగా స్వామివారి దర్శన భాగ్యం కల్పించిన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారికి గోదా మాలలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారికి మహా భక్తురాలైన (ఆండాళ్ అమ్మవారు) శ్రీ గోదాదేవి పరిణయోత్సవం పురస్కరించుకొని గోదామాలాలు శ్రీవారి మూలవిరాట్‌కు బుధవారం ఉదయం అలంకరించారు. తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలోని ఆండాళ్ గోదాదేవి చెంత నుండి శ్రీవారికి ప్రత్యేక మాలలు కానుకగా అందాయి. గోదాదేవి మాలాలు తిరుపతి నుండి తిరుమల పెద్ద జియర్‌స్వామివారి మఠానికి బుధవారం ఉదయం చేరుకున్నాయి. అనంతరం పెద్ద జియ్యార్ మఠం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి మూలవిరాట్టుకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జియర్‌స్వామి, చిన్న జియర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, గోవిందరాజ స్వామి ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభం:** పవిత్రమైన ధనుర్మాసం మంగళవారం ముగియడంతో బుధవారం ఉదయం నుండి తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభమైంది. గత ఏడాది డిసెంబరు 16వ తేదీ ఉదయం నుండి ధనుర్మాస ఘడియలు ప్రారంభం కావడంతో డిసెంబరు 17వ తేదీ నుండి శ్రీవారి ఆలయంలో సుప్రభాతం స్థానంలో గోదా తిరుప్పావై పారాయణం కొనసాగింది. అయితే జనవరి 14వ తేదీ ధనుర్మాస ఘడియలు పూర్తికావడంతో, జనవరి 15వ తేదీ నుండి యథాప్రకారం శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునః ప్రారంభమైంది.



## వైభవంగా కైలాసగిరి కొండ శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ

### - గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని దేవస్థానం అధికారులు బుధవారం వైభవంగా నిర్వహిం చారు. ఫిబ్రవరిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మునులు. రుషులను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శివపార్వతుల కళ్యాణానికి పిలుపు కొరకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డి. డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి. లోకేష్ రెడ్డి. టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్. సంబంధం గురుకుల్. ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తి స్వామి వారిని దర్శించుకున్నారు. కైలాసగిరి కొండ స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణ సందర్భంగా ఇతర ప్రాంతాల ప్రజలు భక్తి భావంతో గిరి ప్రతిక్షణం చేశారు. స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు. కైలాసగిరి కొండ గిరి ప్రదక్షణలో చుట్టు పక్కల ప్రాంతాలు ప్రజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. 20 గ్రామలు ప్రజలు స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు.





## శ్రీవారి సేవలో చాగంటి కోటేశ్వర రావు, క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో టీమ్ ఇండియా క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి, ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావులు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల నితీష్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏడాదికి ఒక్కసారైనా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. విరాట్ కోహ్లిని ఆదర్శంగా తీసుకొని క్రికెట్ ఆడటం ప్రారంభించామన్నారు. ఆయనతో కలసి క్రికెట్ ఆడటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. విరాట్ నుంచి అభినందనలు రావడం ఇంకా ఆనందాన్ని ఇచ్చిందని తెలియజేశారు.





## శివయ్య సేవలో సినీ హీరో కృష్ణసాయి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనానికి బుధవారం తెలుగు సినీ కథానాయకుడు కృష్ణ సాయి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం బయట కృష్ణ సాయి మాట్లాడారు. తాను కథానాయకుడుగా ఇటీవల విడుదలైన జ్యూయల్ థీఫ్ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఇందుకు ఆయన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. విభిన్న కథాంశంతో ఉన్న ఒక క్రైమ్ సినిమాలో త్వరలోనే తాను నటించనున్నట్లు ఈ సందర్భంగా కృష్ణసాయి తెలిపారు. ఇక తన కృష్ణసాయి ఇంటర్నేషనల్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు. తన సినిమాలు విజయవంతం కావాలని శ్రీకాళహస్తీశ్వర స్వామిని వేడుకున్నట్లు కృష్ణసాయి తెలిపారు.



## యనమసామన పల్లిలో మామిడి చెట్లు నరికి వేత

### - పోలీసులకు బాధితుడు ఫిర్యాదు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని కాగితి గ్రామపంచాయతీ యనమసామన పల్లికి చెందిన మునిరామి రెడ్డి కుమారుడు రెడ్డికి 29 ఏ చింతమాకుల పల్లి రెవెన్యూ పైకి 368/1 నందులో 2.90 సెంట్ల భూమిలో గత పదిహేను సంవత్సరాలు ముందు మామిడి మొక్కలు నాటి అప్పటి నుండి సదరు భూమిలో వచ్చే ఫలసాయం అనుభవించుకుంటూ జీవనం సాగిస్తున్నని, 10 జనవరి 2025 న యనమసామన పల్లికి చెందిన రెడ్డెప్ప కుమారుడు భద్ర మా భూమిలోకి వచ్చి కళ్ళను జేసిబి సహాయంతో తొలగించినారు. వెంటనే మేము వెళ్ళి అతన్ని అడ్డు కొని, తక్షణం చౌడేపల్లి రెవెన్యూ సిబ్బందికి, చౌడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. రెవెన్యూ సిబ్బంది, పోలీసులు సదరు భూమిలోనికి వెళ్ళళద్దని చెప్పారన్నారు. రీ నెల 13వ తేదీ రాత్రి తాము ఎవరూ లేని సమయంలో తన అనుచరులైన ఎ.రెడ్డెప్ప, ఎ.రాణి, ఎ.చిన్నరెడ్డెప్ప, ఎ.సుగుణమ్మ, ఎ.పెద్దరెడ్డెప్ప, ఎ.గంగరాజు, ఎ.మహేష్, ఎ.ప్రభాకర్, ఎ.వీరభద్రలు అందరూ కలసి 15 సంవత్సరాల వయస్సు గల మామిడి చెట్లు నరికి వేశారని 14 జనవరి 2025 స్థానిక పోలీస్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ విషయంపైన రెడ్డిరాజ మాట్లాడుతూ ఈవిధముగా అతనికి సంబంధం లేని భూములను అన్యాయంగా ఆక్రమించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు న్యాయం చేయాలని కోరడమైనది.





## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**పాకాల, మేజర్‌న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ కాలమాన పట్టికను బుధవారం మండలంలోని కే వడ్డేపల్లి పంచాయతీకి చెందిన డాక్టర్ రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి దిన పత్రిక సూర్య మంచి మంచి వార్తలు రాస్తూ ప్రజా ఆదరణ పొందాలని సూచించారు.

## సంక్రాంతి ఆటల పోటీల్లో బహుమతుల ప్రదానం

**కేవిబి పురం, మేజర్ న్యూస్:** రాయపేడు గ్రామం ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంక్రాంతి ఆటల పోటీలలో విజేతలైన చిన్నారులకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన రాయపేడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ రన్నింగ్ రేస్ లెమన్ అండ్ స్పూన్ గని బ్యాగ్ తదితర పోటీలు నిర్వహించారు. విజేతలైన ఈశ్వరి సంజన రూప ముని లక్ష్మీ యామిని యోగి పార్ధు లకు బహుమతులను మండలంలోని సీనియర్ జర్నలిస్ట్ కేవీబి పురం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముని భాస్కర్ పాఠశాల మాజీ చైర్మన్ మురళి ఉపాధ్యాయుడు రఘు చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాయపేడు గ్రామంలోని గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ దాసరి అనిత యాదవ్ లహరి యాదవ్ సౌమ్య యాదవ్ రమేష్ యాదవ్ సంజనా యాదవ్ బాలయ్య నాగూరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పరమల అరుంధతివాడలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు గౌరీ పూజలు, గొబ్బియాలు పాటలు పాడారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కైలాసగిరి ప్రదక్షిణ కార్యక్రమంలో భాగంగా జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునివెంట వందలా మందిగా భక్తజనం వెంట సాగింది. ఈ సందర్భంగా బుధవారం దారివెంట వచ్చే భక్తులకు తెలుగుదేశం పార్టీ నాయకులు లక్కమనేని మధుబాబు అన్నదానం చేశారు. స్థానిక వెలంపాళెం వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కొట్టుచుట్టుకు ఆలయం నుంచి స్వామి, అమ్మవార్లతో కలిసి వచ్చిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు ఇక్కడకు చేరుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మధుబాబును కలిసి అభినందించారు. సేవా హృదయం కలిగి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కమనేని మధుబాబు కుటుంబ సభ్యులు, ఆయన ముఖ్య అనుచరులు, అభిమానులు, పలువురు పాల్గొన్నారు.

## పేదలకు సంక్రాంతి కానుకలు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి సంక్రాంతి పండుగ వేళ పేదలకు తనవంతు సాయం చేసి దాతృత్వం చాటుకున్నారు. భోగి పండుగ పురస్కరించుకుని తొట్టంబేడు మండలం గొట్టిపూడి, రాంబట్లపల్లె, కొండరాజులపల్లె గిరిజనకాలనీ వాసులకు కోడిగుడ్లు, కోడి మాంసం పంపిణీ చేశారు. ఇక సంక్రాంతి పండుగ సందర్భంగా తొట్టంబేడు మండలం రాంబట్లపల్లిలో వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు ప్రసాదాలు పంచి పెట్టారు. అదేవిధంగా రాంబట్లపల్లెలో ఆరు నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. ఇక రాంబట్లపల్లెలో ఇటీవల పెళ్లి చేసుకున్న జంటకు వాళ్ల ఇంటికి వెళ్లి ఆశీర్వదించారు. అలాగే కలవగుంట భరత్ రెడ్డి ఆ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలవగుంట మహదేవరెడ్డి, మురళి యాదవ్, హరి రెడ్డి, లోకనాథం రాయల్, ధన, బాలు, చంద్ర, మునిచంద్ర, శ్రీను, రాము, లక్ష్మణ్, భరత్, శరత్, సురేష్, గోపి, పరశురామ్, ప్రతాప్, అరవింద్, మునెయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ బాలాజీ మృతి

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని కొలింపల్లి వద్ద ఈ నెల 13న 2025న బోయకొండకు వెళ్ళి తిరిగి వస్తుండగా బాలాజీ తన ద్విచక్రవాహనం నెంబర్ ఏపి03సిక్యూ 6342 వాహనంలో వొడ్డాని చింతతోపు వద్ద వెనకాలే వస్తున్న ప్రవేటు బస్సు ఏ.పి 03టి.సి.9519 డ్రైవర్ వెంకట్రమణ వెనకనుండి గుద్దడం వలన గాయపడిన బాలాజీ చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ప్రమాద ఘటనపై చౌడేపల్లి పోలీస్‌స్టేషన్ నందు క్రైం నెంబర్ 05/2025గా యు/ఎస్ 106 బిఎన్ఎస్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేయడమైనదని యస్సై నాగేశ్వర్ రావు తెలియజేశారు.



## గంగమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం తయురు పాయకట్టు ఇలవేల్పు శ్రీ ఆరిమాని గంగమ్మ తల్లి ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సంక్రాంతి ఉత్సవాలు ప్రతిఏటా నిర్వహిస్తారు అమ్మవారిని దర్శించడానికి ప్రక్క రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు భారీ ఎత్తున పాల్గొని పొంగళ్ళు పెట్టి మేకపోతును బలి ఇచ్చి మొక్కను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షణలో 30 సీసీ కెమెరాలు నాలుగు డ్రోన్ కెమెరాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అత్యవసర పరిస్థితికి సంబంధించి మెడికల్ క్యాంపు ను కూడా ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించడానికి భారీ ఎత్తున భక్తులు పోటెత్తారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పైనేని ధనుంజయ నాయుడు, ఆలయ ఈవో తిమ్మారెడ్డి కార్వేటినగరం సీఐ హనుమంతప్ప ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్, కార్వేటి నగరం ఎస్సై రాజకుమార్, పాలసముద్రం ఎస్సై చిన్న రెడ్డప్ప, పైనేని మురళి, బాలాజీ నాయుడు బిల్డర్ గంగాధరం తయ్యూరు పాయకట్టు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## కన్నుల పండువగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం స్వామి అమ్మ వార్ల గిరిప్రదక్షిణ లో భాగంగా కనుమ పురస్కరించుకొని కన్నులు పండుగ గిరి ప్రదక్షణ భక్తజన సందోహంతో గిరి ప్రదక్షిణకు పరమేష్ఠి ఆగమనంతో పులకించిపోయాయి కైలాస గిరికోనలు మధ్యాహ్నం అంజూరు మండపం వద్ద శ్రీపాద కూలీలకు భక్తులకు అన్నదానం ఏర్పాట్లు చేశారు.



## గిరిజనులకు దుస్తులు పంపిణీ

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని ఊనుగుంటపాలెం గ్రామంలో కొడవలూరి దీపక్ రామి రెడ్డి గిరిజన కాలనీ నందు సంక్రాంతి సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళి చేతుల మీదుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు కొడవలూరు ధనంజయ రెడ్డి 300 మంది గిరిజనులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ



మాట్లాడుతూ కొడవలూరు ధనుంజయ రెడ్డి ప్రతి సంక్రాంతికి గిరిజనులు పేద ప్రజల మధ్యలో వేడుకలు జరుపుకోవడం, ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. తన సొంత నిధులు వెచ్చించి కొడవలూరు ధనుంజయ రెడ్డి మరియు ఆయన కుమారుడు దీపక్ రామి రెడ్డిలు ఈ సంక్రాంతి జరుపుకోవడం ఈ విధంగా ఆలోచించడం సంబరాలు జరుపుకోవడం అందరి వల్ల కాదని కొనియాడారు. రాబోయే రోజుల్లో యువత ఆదర్శప్రాయంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం ప్రజల మధ్య సంక్రాంతి అంటే ఇలా ఉంటుంది అన్న విధంగా ప్రజల మధ్య కోలాహాలంగా. వివిధ సంగీత వాయిద్యాల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి, ఎంపీపీ దాసరి అంజమ్మ, గోనుపల్లి శేషమ్మ, పుట్టా నారాయణ, కోటా రెడ్డి, నాగూర్ యాదవ్, సుబ్రహ్మణ్యం, శివరాం నాయుడు, హనుమంత్ రెడ్డి, గోనుపల్లి మస్తాన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాటు పనులు పరిశీలించిన అధికారులు

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బివి పాలెం ఓడరేవు వద్ద 18, 19, 20 తేదీలలో జరగనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ పనులను బుధవారం జిల్లా అధికారులు పరిశీలించారు. బీవీ పాలెం నందు పడవ పందాలు జరగనున్న నేపథ్యంలో అక్కడకు వచ్చే సందర్శకులకు ఎలాంటి అసౌక్యారాలు కలగకుండా చూడాలని జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి చెన్నయ్య డీఎఫ్ఓ హారిక, పిడి శోభన్ బాబు, తాసిల్దార్ శరత్‌బాబు, తడ ఎంపీడీవో ఎన్ విజయకుమార్ టిడిపి నాయకుడు బొమ్మన శ్రీధర్, ఎలుమలై, ఇతర శాఖల అధికారులు టిడిపి నాయకులు ఉన్నారు.



## తిరుమలలో విషాదం

### రెండవ అంతస్థు నుంచి కింద పడి మూడేళ్ల బాలుడి మృతి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో వసతి సముదాయం రెండవ అంతస్థు నుంచి క్రిందపడి మూడు ఏళ్ల బాలుడి మృతి.కడప టౌన్ చిన్న చౌక్ కి చెందిన శ్రీనివాసులు, కృష్ణవేణి దంపతుల రెండవ కుమారుడు సాత్విక్ శ్రీనివాస రాజు ప్రమాదవశాత్తు ఆడుకుంటూ రెండవ అంతస్తు నుంచి క్రింద పడ్డ సాత్విక్.శ్రీవారి దర్శనార్థం 13వ తేది కుటుంబంతో తిరుపతి కి చేరుకున్న శ్రీనివాసులు. 16వ తేదీకి దర్శన టోకెన్లను కేటాయించిన టీటీడీ. నేడు తిరుమల చేరుకొని ఆర్టీసీ బస్టాండ్ లోని పద్మనాభ నిలయంలో లాకర్ పోందిన శ్రీనివాసులు కుటుంబం.సాయంత్రం 5 గంటల సమయంలో అన్నతో ఆడుకుంటూ క్రిందపడిన సాత్విక్.తీవ్ర గాయాలు కావడంతో అశ్విని ఆసుపత్రికి తరలించారు.అశ్వని ఆసుపత్రిలో చికిత్స పోందుతు మృతి చెందిన సాత్విక్. బాబు మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.



## విద్యుత్‌ఘాతంతో పాడి ఆవు మృతి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక పాడావు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పాడి ఆవులకు ప్రసిద్ధి పుంగనూరు ప్రతి బుధవారం పశువుల సంత మార్కెట్ యార్డ్ నందు జరుగుతుంది. ఈ సంతకు సుదూర ప్రాంతాలునుండి రైతులు వచ్చి ఆవులను కొనుగోలు చేస్తుంటారు. అయితే కొన్ని రోజుల నుండి సంత ప్రాంతంలో విద్యుత్ తీగలు తెగి కింద పడి ఉన్నాయి అని రైతు శ్రీరాములు మీడియాకు తెలిపాడు. మరమ్మతులు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండటంతో ఒక పాడి ఆవు మృతి చెందింది. అలాగే అటువైపు వెళున్న రైతులను అప్రమత్తం చేయడంతో ప్రాణాపాయం తప్పిందంటున్నారు. పశువుల సంతకు వచ్చిన రైతులు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి ఘటనలు జరగకుడా చూడాలని రైతుల కోరుతున్నారు.



## సీఎంకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వీఎం థామస్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని నారావారిపల్లెలోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైకాపా యువజన అధ్యక్షుడిగా ఉదయ్ వంశీ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా ఉదయ వంశీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ వంశీ మాట్లాడుతూ మాజీ ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. రానున్న రోజుల్లో అందరిని కలుపుకుంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీస్ సేవలను ప్రజలకు తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ పదవి రావడానికి కారకులైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూములు కరుణాకర్ రెడ్డి కి అదేవిధంగా అభినయ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వైసిపి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వైసిపి జిల్లా ప్రచార కమిటీ సభ్యుడుగా వెదురుకుప్పం మండలం బ్రాహ్మణ పల్లె గ్రామానికి చెందిన బట్టే సుబ్రహ్మణ్యం ను నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులో పేర్కొన్నారు. బట్టే సుబ్రమణ్యం వైకాపా పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ పార్టీ కార్యకర్తలకు చేదోడు వాదోడుగా నిలవడం గుర్తించిన వైకాపా పార్టీ అతనికి జిల్లాలో సముచిత స్థానాన్ని ఇచ్చినట్లు పలువురు పేర్కొన్నారు.

## బంగారమ్మకు పండ్లతో అలంకరణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** నగరంలో వెలసిన గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా ఆలయంలో అమ్మవారికి పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు, ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు, తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగయ్య మృతి టీడీపీకి తీరని లోటు : విప్ థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బండమీద ఇండ్లు గ్రామానికి చెందిన పోటుగారి గంగయ్య మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు గంగయ్య సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే థామస్ బండమీద ఇండ్లు గ్రామానికి చేరుకొని మృతదేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. గంగయ్య టిఎన్టియుసి ఉపాధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించినట్లు ఆయన కొనియాడారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు. పార్టీ పరంగా కుటుంబ సభ్యులను ఆదుకోనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. గంగయ్య మృతి పట్ల వివిధ పార్టీ నాయకులు విడివిడిగా నివాళులర్పించారు.

## వెల్లంపాడులో క్రికెట్ టోర్నమెంట్

**కేవీబి పురం, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడు గ్రామంలో నేడు వెల్లంపాడు



క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సుమన్ గణేష్‌ల ఆధ్వర్యంలో వల్లూరు వెంకటేశ్వర్లు నాయుడు జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్గనైజర్స్ మాట్లాడుతూ వల్లూరు వెంకటేశ్వర్లు నాయుడు జ్ఞాపకార్థంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందని ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మొత్తం 20 క్రికెట్ టీమ్ లు తలబడ్డాయని, అందులో పెరియవరం టీమ్ విన్నర్‌గా నిలవగా కమ్మకొత్తూరు టీమ్ రన్నర్‌గా నిలిచిందని తెలియజేసారు. విన్నర్ టీమ్ కి రూపాయలు 12016/ లు, రన్నర్ టీమ్‌కి రూపాయలు 6016/- లను బహుమతిగా ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ వాసు కార్తీక్ వినయ్ వినోద్, రాంబాబు శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

# కుప్పంలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై ప్రజల హర్షం

**కుప్పం, మేజర్‌న్యూస్:** నూతనంగా బెంగళూరు నుండి ఉత్తరాఖండ్‌లోని లాల్కువాకు వెళ్ళు నైనిటాల్ ఎక్స్ ప్రెస్ రైలు 05073/05074 కుప్పంలో నిలుపుదల చేయడంపై కుప్పం ప్రజలు, కూటమి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్త రైళ్లకు పూజలు నిర్వహించి రైలు లోకో పైలట్ డ్రైవర్లు, రైల్వే సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ రైలు బెంగళూరు నుండి కుప్పం మీదుగా రేణిగుంట విజయవాడ వరంగల్, నాగపూర్ ,ఝాన్సీ, గ్వాలియర్, అగ్ర, మధుర మీదుగా ఉత్తరాఖండ్ లోని దేవ భూమికి వెళుతుందన్నారు. కుప్పం ప్రజలు ఈ రైలు వెళ్ళు మార్గంలో సమీప దూరంలో హిందువులు పవిత్ర ప్రదేశాలుగా భావించే గంగోత్రి, యమునోత్రి ,కేదార్నాథ్ ,బద్రీనాథ్ తోపాటు ఢిల్లీ మొదలకు ప్రాంతాలు సందర్శించవచ్చు అని తెలిపారు. ఈ రైలు ప్రతి మంగళవారం ఉదయం 9 గంటలకు కుప్పం రైల్వే స్టేషన్ నుండి విజయవాడ మీదుగా లాల్కువ కు చేరును. అదేవిధంగా లాల్కువ లో శనివారం బయలుదేరి ఆదివారం రాత్రి విజయవాడ నుండి బయలుదేరి కుప్పం కి సోమవారం 12:30 కు చేరునున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ రైల్వే వల్ల మన రాష్ట్ర రాజధాని అమరావతికి మరియు తెలంగాణ రాష్ట్రం వరంగల్ వరకు ప్రయాణించే వెసులుబాటు కుప్పం ప్రజలకు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైలు నిలుపుదల చేయుటకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవికి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు మల ప్రసాద్ రావుకి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి విప్, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ కి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నంకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకుమార్, డాక్టర్ వెంకటేష్,, గోపీనాథ్, కౌన్సిలర్లు జిమ్ దాము ,జాకీర్, సోమశేఖర్, వేలు మరియు సత్యేంద్ర శేఖర్, కన్నన్, మంజునాథ్, అప్పు, బిజెపి శివ, జనసేన నరేష్, బాలసుబ్రమణ్యం. సాయి మాతా సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనుమ సంబరాలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరులో కనుమ సంభరాలు బుధవారం ఘనంగా జరిగాయి. పెద్దపంజాని మండలం కెలవాతిలో జరిగిన కనుమ వేడుకలలో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి తమ కుటుంబీకులతో కలసి పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థులతో కలసి గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సాంప్రదాయ ప్రకారం గ్రామ పురవీధులలో గోవులను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సేవకులకు ఆశీర్వాద కూడిక



**కోట, మేజర్ న్యూస్ :** మండలంలోని ఉత్తమ నెల్లూరు గ్రామంలో సియోను మినిస్ట్రీస్ వారు సేవకుల సహవాస కూడిక నిర్వహించడం జరిగింది ఉత్తమ నెల్లూరు సియోను మినిస్ట్రీస్ పాస్టర్స్ ఎం.జి జోసెఫ్, ఎం.జి స్వరూప ఆధ్వర్యంలో అరవై మంది చర్చ్ పాస్టర్లకు నూతన సంవత్సరం సందర్భంగా బట్టలు గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వచ్చిన పాస్టర్లకు, సంఘ విశ్వాసులకు ప్రేమ విందు ఏర్పాటు చేసారు ప్రార్ధనలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి చెన్నై , శ్రీ కాళహస్తి, సూళ్లూరుపేట, నాయుడుపేట, కోట, చిట్టమూరు నుంచి వచ్చిన పాస్టర్లకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ.ఎం.జి జోసెఫ్, ఎం.జి స్వరూప, ఫాస్టర్ ఎలీషా,పాస్టర్ జాన్, కోట, చిట్టమూరు పాస్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ముని రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కరుణాకర్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నడవలూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు యోగానంద రెడ్డి పెదనాన్న నాసిపి రెడ్డి గారి ముని రెడ్డి (102) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కరుణాకర్ రెడ్డి నడవలూరు గ్రామానికి చేరుకుని ముని రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

### ఆలయ సిబ్బందికి దుస్తులు పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పనిచేస్తున్న సిబ్బందికి, కార్వేటి నగరం గ్రామానికి చెందిన ఆలయంలో ధనుర్మాసంలో వేద పారాయణం నిర్వహించే వారు సిబ్బందికి దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు పురుషోత్తం రాజు, గౌతమ్ రాజు, పయని రెడ్డి, భరత్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితులు సహాయార్థం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి నింద్ర సుధాకర్ వరద బాధితుల సహాయార్థం ఒక లక్ష రూపాయల చెక్కును అందజేశారు. శ్రీకాళహస్తి లాడ్జ్ అసోసియేషన్ తరపున 1,50,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నింద్ర సుధాకర్. రంగినేని చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్దుని సేవలో ప్రముఖులు



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శివశంకరి గౌడు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కుటుంబ సమేతంగా వంటి ప్రముఖులు వేర్వేరుగా బుధవారం ఉదయం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ సూపర్ డెంట్ వాసు ఆలయ వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండి తుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి కాణిపాకం ఆలయ మాజీ ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ మణినా యుడు, కాణిపాకం ఎస్ఐ. దరిణిధర, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన వినుత కోటా



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి వేడుకలుకు సొంత గ్రామం నారా వారి పల్లికి విచ్చేసి తిరుగు పయనంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఘనంగా వీడ్కోలు పలికారు.

## రేషన్ డీలర్ మృతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీ పరిధిలో ఉన్న మూల కండిగ గ్రామంలో రేషన్ డీలర్‌గా పనిచేస్తున్న మంచాల దేవేంద్ర 26 గ్రామంలో సంక్రాంతి వేడుకల్లో కబడ్డీ ఆడుతూ సమయంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతదేహానికి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు, మాట్లాడుతూ చిన్న వయసులో గుండెపోటు రావడం బాధాకరమన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు చంగల్రా యాదవ్, కృష్ణాపురం జలాశ అధ్యక్షులు అన్నామలై, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ సోమశేఖర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ, వెంకట ముని, శేఖర్ సుబ్రహ్మణ్యం బాలాజీ, జయశంకర్ నాయుడు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. గ్రామం పూర్తిగా శోక సముద్రంలో మునిగింది.

### మంత్రి నారాలోకేష్‌కి వీడ్కోలు పలికిన డాలర్స్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనలో భాగంగా నారావారి పల్లెలో సంక్రాంతి సంబరాలలో పాల్గొని అమరావతికి తిరుగు ప్రయాణమైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి ఆత్మీయ వీడ్కోల పలికారు. బుధవారం నారావారిపల్లెలో ఆయన మంత్రిని కలిసి సుమారు గంటపాటు స్థానిక రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని దివాకర్ రెడ్డికి మంత్రి సూచించినట్టు సమాచారం. పార్టీ కోసం పాటుపడిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటానని వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని మంత్రి భరోసా కల్పించారు.

# ఆంధ్రాను స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047గా తయారు చేస్తా



(మొదటిపేజీ తరువాయి)

విధానంగా మన రాష్ట్ర పెన్షన్ విధానం ఉంది. రాష్ట్రంలో 199 అన్నా క్యాంటీన్ల ద్వారా పేదవారికి 5రూపాయలకే భోజనం అందిస్తున్నామని. భవిష్యత్తులో ప్రతి నియోజక వర్గంలో ఒక అన్నాక్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇదివరకు దీపం నేనే ప్రారంభించ. ఇప్పుడు దీపం2 కింద సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్‌లు అందిచడంలో భాగంగా ప్రస్తుతం ఒక గ్యాస్ సిలిండర్ అందించాం. మిగిలినవి కూడా ఆయా సమయాల్లో అందిస్తాం.. పైప్డ్ గ్యాస్ అమలుకు పరిశీలిస్తున్నాం త్వరలో శ్రీకారం చుడతామని పండుగ కానుకగా ఉద్యోగులు, పోలీసులు చిన్న కంట్రాక్టర్‌లకు ఎప్పుడు నుంచో పెండింగ్‌లో పలు అంశాలకు సంబందించిన రూ.6700 కోట్లు విడుదల చేసాం. కేసరి మొన్న ఇచ్చింది దాంట్లో పోలవరం నిర్వాసితులకు ఏడు సంవత్సరాల నుండి పెండింగ్ ఉన్న 996 కోట్లు ఇచ్చాము, 125కోట్లు సిఎం రిలీఫ్‌కింద విడుదల చేశామని 4,56,000 మందికి సంబంధించిన ధాన్యం కొనుగోలు పెండింగ్ బకాయిలు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో 6,655 కోట్లు విడుదల చేశాం. పాత బకాయిలు 1600 కోట్లు ఉంటే వాటిని కూడా విడుదల చేశామని ప్రతిపక్షాల వారిని గుర్తు చేసుకోమన్నారు. ప్రభుత్వం నిబద్దతో పని చేస్తోంది. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా 2 లక్షల 8 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఫౌండేషన్, ప్రారంభోత్సవాలు జరిగే పరిస్థితి మన రాష్టంలో ఉంది ఇది ఒక చరిత్ర పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రజలకు మంచిగా అన్ని రంగాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నానమని పేదవాళ్ళు పేద వాళ్ళుగా ఉండ కూడదనే ఉద్దేశంతో పీ4 పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్ షిప్ విధానం తీసుకుని వస్తున్నామని జీవితంలో అభివృద్ధి చెందిన వాళ్ళు తమ తోటి ప్రజలను కూడా అభివృద్ధి అయ్యేలా తమ పూర్తీ సహకారం అందించాలి అప్పుడు అందరు ఆనందంగా ఉంటారు. సమాజం బాగుటుంది. దానికోసం నేను పనిచేస్తున్నానన్నారు. కుప్పం, నారావారి పల్లి 3 సచివాలయాలు ఒక పైలట్ ప్రాజెక్టుగా చేసుకుని ప్రభుత్వం అందించే కార్యక్రమాలను అమలు చేసి వీరి జీవన ప్రమాణాలు మార్చే విధంగా పనిచేసే విధంగా ప్రణాళిక చేస్తున్నామని ఈ ప్రాంతంలో 33 హ్యాబిటేషన్లు ఉన్నాయి. 2560 ఇల్లు, 5200 జనాభా ఉన్నారు. ప్రజలను ఒక ఆస్తిగా ఉపయోగించుకుని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి పాడి పరిశ్రమ పంటలు చేయడం. ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రేన్యూర్‌ని తయారు చేయడం ఇక్కడ ఉన్న 35మరుగుదొడ్ల నిర్మాణం, 137మందికి ఎన్టీఆర్ భరోసా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరిస్తున్నాం, 286 మందికి ఇల్లు లేవని వారికి సంవత్సరంలో ఇళ్ళ కట్టిస్తామని. గ్యాస్ కనెక్షన్‌లు 286 మందికి ఇస్తాం. అదే విధంగా గ్యాస్ పైప్ లైన్ సౌకర్యం కల్పించడం కి చర్యలు చేపడతాం, 24 గంటలు నీరు వచ్చే విధం వాటర్ ట్యాప్ కనేక్షన్లు ఇస్తాం. పిఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటికి సోలార్ ఎనర్జీ అందిస్తాం. వారు అదనంగా విద్యుత్ తయారు చేసి ఇస్తే యూనిట్‌కు రూ.2.80లు ఆదాయం వచ్చేలా చేస్తాం. ఈ ఉగాదికి అందరికీ సోలార్ రూఫ్‌టాప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశించానని, ఈనెల 18న వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆదార్, క్యాస్ట్, నేటివిటీ, డేట్ అఫ్ బర్త్, సర్టిఫికెట్లు, అడంగల్ వంటి 150సర్వీసుల వరకు అందుబాటులోకి తీసుకొని రానున్నామని దీని ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో చుట్టూ తిరగకుండా ఫోన్‌లోనే కావాల్సిన సర్టిఫికెట్, సేవలను సామాన్య ప్రజలు పొందే విధంగా వాట్సాప్ సర్వీసును తీసుకొని వస్తున్నామని చంద్రగిరి నియోజకవర్గం ప్రాంతంలో పశువులు ఉన్న ప్రతి ఒక్కరికి క్యాటిల్‌షెడ్లను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని నారావారపల్లెలో ఉన్న ఆసుపత్రి 5 వేల మంది వరకు వైద్యం అందేలా చర్యలు తీసుకుంటాం, వైద్యం కోసం వచ్చే వారికి మద్యాహం భోజన సౌకర్యం కూడా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామాని ఇరిగేషన్ హంద్రీ నీవానీరు కల్లూరు, మంగళంపేట నుండి మూలపల్లికి తీసుకుని వస్తాం కణితి మడుగు వాగుకు అక్కడి నుండి కళ్యాణి డ్యాంకు, కొటాల వరకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని రంగంపేటలో స్కూల్ రూ.1.10 కోట్లతో శ్రీసిటీ వారి అద్వర్యంలో ఒక మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దుతున్నామని కేర్ అండ్ గ్రో ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు నిర్వహిస్తూ, పిల్లల మానసిక, శారీరక, విద్యా పరమైన అంశాలలో మెరుగ్గా ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎంటర్ ప్రేన్యుర్ కావాలనే వారికి సరైన శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తామని ఈ ప్రాంతంలోని చెత్తను 3 ఆటోల ద్వారా సేకరించి దీని నుండి కంపోస్ట్‌గా తయరుచేసి చెత్త అనేది లేకుండా ఉండేలా పరిశుభ్రమైన ప్రాంతంగా మారుస్తామని జీరో బడ్జెట్ న్యాచురల్ ఫార్మింగ్‌కు తీసుకొస్తామని మహిళాలకు ఈ ఆటోలు ఇచ్చాం తద్వారా నెలకు 12 వేల వరకు వారికి పెట్రోల్ డీజల్ మిగల నుందని, ఈజీ మార్ట్ ద్వారా చిన్న చిన్న కిరాణా కొట్టులను మాడ్రనైజ్ చేసే విధంగా చర్యలు తెసుకుంటున్నామని ప్రతి ఒక్కరికీ ఆదాయం పెరగాలి ఆరోగ్యం కోసం టిసిఎస్ కోలార్‌లో మంచి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దానిని కూడా ఇక్కడ అడాప్ట్ చేస్తున్నాం. దీని ద్వారా మెరుగైన వైద్యం అందించే ఈ పైలట్ ప్రాజెక్ట్ లో మంచి ఫలితం సాదిస్తే రాష్టం మొత్తం అమలు చేస్తామని టెక్నాలజీ లో వినూత్న మార్పులు వస్తున్నాయి. దీనిని ఉపయోగించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని మంచి పని చేస్తున్నా కూడా వైకాపా పార్టీ విష ప్రచారం చేస్తోందని వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ అని చెప్పా వన్ ఫ్యామిలీ వన్ ఎఐ నేర్చుకోవాలిలని అన్ని వ్యవస్థలు గాడిలో పెడతాం అందరికీ న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, అనిమిని రవి నాయుడు, తిరుపతి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు నరసింహ యాదవ్ పాల్గొన్నారు





## వైభవంగా ప్రణయ కలహోత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం సాయంత్రం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో భాగంగా సాయంత్రం శ్రీ మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరపున జియ్యంగార్లు పూల చెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరి వేసారు.

స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## తిరుమలలో ఘనంగా పార్వేట ఉత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవం బుధవారం ఘనంగా జరిగింది. బుధవారం మధ్యాహ్నం 1 గంటకు మలయప్పస్వామివారు తిరుచ్చిలో వేంచేసారు. వారి వెంట మరో తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి వేంచేసారు. అనంతరం పార్వేట మండపం నందు పుణ్యాహము, ఆరాధన, నివేదనం జరిగి హారతులు జరిగాయి. అనంతరం ఉభయదారులైన తాళ్ళపాక వారికి, మఠంవారికి మర్యాదలు జరిగాయి. శ్రీకృష్ణస్వామివారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు వేంచేపుచేసి పాలు, వెన్న, హారతులు సమర్పించారు. అంతకు ముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు స్వామివారి సంకీర్తనలుఆలంపించారు. తరువాత మలయప్ప స్వామివారి తరపున కొందరు అర్చకులు ముందునకు కొంత దూరము పరుగెత్తి మూడుసార్లు ఈటెను విసరడం జరిగింది. ఇంతటితో ఎంతో వేడుకగా జరిగే పార్వేట ఉత్సవం ఘనంగా ముగిసింది. ఈ ఉత్సవంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీఓ లోకనాథం, ముఖ్యఅర్చకులు కిరణ్‌స్వామి, పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదారు బాలసుబ్రమణ్యం ఇతర ఉన్నతాధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116